# బూర్గంపాడు రిజిస్ట్రార్ కార్యాలయం

# అక్రమాల పుట్ట

- రిజిస్ట్రార్ ఫోన్‌లో 250 ఫోన్ పేల గుట్టు
- అక్రమాలు జరుగుతుంటే మీరేం చేస్తున్నట్టు డిఆర్‌ను నిలదీసిన ఏసీబీ





**కొత్తగూడెం జూన్ 27 నవభూమి. ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం అక్రమాల పుట్టగా మారినట్టు ఏసీబీ ఆకస్మిక తనిఖీల్లో ఆధారాలు లభించినట్టు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకొని, పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్టు సమాచారం. తన బంధువును,మరొకరిని నియమించుకొని వల్ల ఫోన్ లోకి అక్రమ సొమ్మును బదిలీ చేయించుకుని తన సొంత ఖాతాలు బదిలీ చేయించుకుంటున్నట్టు తెలుస్తుంది. అక్కడ ఆఫీస్ రికార్డులను నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా ఉన్నట్టు తెలుస్తుంది. దీని పై డిఆర్ ను ఏసీబీ ఇన్ని అక్రమాలు జరుగుతుంటే మీరేం చేస్తున్నట్టు అన్నట్టు గట్టిగా నిలదీసినట్టు సమాచారం. ఫోన్ పరిశీలనలో 250 పైగా ఫోన్ పే బదిలీలు ఉన్నట్టు తెలియ వచ్చింది. దీనిపై ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ నిర్వహిస్తున్నారు. రికార్డుల మెయింటెనెన్స్ కూడా సరిగ్గా లేదని చాలా అవకతవకలు ఉన్నాయని తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది.దీంతో జిల్లా అధికారి సైతం బూర్గంపాడు రావాల్సి వచ్చిందని తెలిసింది. ఇక్కడ ఇంత జరుగుతున్న జిల్లా అధికారికి తెలియకపోవడం విశేషంగా భావిస్తున్నారు. కింద జరిగే వసూళ్ల కార్యక్రమంలో పై వరకు వాటాలు వెళ్తున్నాయా అన్న అనుమానం వ్యక్తం అవుతుంది. జిల్లా కేంద్రానికి చివరిగా ఉన్న ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తక్కువ రిజిస్ట్రేషన్ జరిగినప్పటికీ ఎక్కువ సొమ్ము చేతులు మారుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించి ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్టు తెలిసింది.నివేదిక పంపినానంతరం మరేదైనా చర్యలు ఉండే అవకాశం. కాగా కొత్తగూడెం లోనూ సబ్ రిజిస్టర్ ఇన్చార్జితోనే నెట్టుకొస్తున్నారు.ఇన్చార్జిల పాలన అస్తవ్యస్తంగా సాగుతుంది. వివిధ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నట్టు సమాచారం .ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ

# ఆకస్మిక సందర్శన



**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు


# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

3

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో 0–5 సంవత్సరాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయిం చాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు




# నవభూమి

## జిల్లా అనుబంధం

28 జూన్,2025 శనివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in





# సుజాతనగర్ మండలంలో రూ.1.30 కోట్ల అభివృద్ధి

# పనుల ప్రారంభించిన కూనంనేని

- రూ.1.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నాం
- ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ మండల పరిధిలో అభివృద్ధి పనుల ప్రాంభం, శంకుస్థాపనలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎనిమిది పంచాయతీల పరిధిలో పూర్తయిన 18 అభివృద్ధి పనులను ప్రారంభించారు. మరో 14 అభివృద్ధి పనులకు ఒక్కరోజే శంకుస్థాపన చేశారు. సర్వారం, కోయగూడెం, బేతంపూడి, జామ్లా తండా, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, నర్సింహా సాగర్, సింగభూపాలెం పంచాయతీల పరిధిలో పరిధిలో రూ.1.30 కోట్లతో పూర్తయిన రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులను ప్రారంభించారు, మరో రూ.1.87కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంబోత్సవ సభల్లో కూనంనేని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వాటి పరిస్కారంకోసం కృషి చేస్తున్నామని, ఇప్పటికే 70 శాతం మేర గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు పూర్తిచేశామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, వైద్య సౌకర్యం వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. మండలంలో త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం మూడు ప్రాంతాల్లో రూ.1.38కోట్లతో నిర్మించనున్న సంపు, పంపు హౌస్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని, మరో రూ.30 లక్షలతో పైపు లైన్ల నిర్మాణం, పునర్నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతి పంచాయతీకి పక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వైద్యశాలలను బలోపేతం చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తున్న చెప్పారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మితమవుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, పిఏసిఎస్ చైర్మన్ మండే మనుమంతరావు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, అధికారులు శివయ్య, కిషన్, నర్మద, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హేమంతరావు, కొమారి కృష్ణ, జక్కుల రాములు, నాయకులు పొదిలి శ్రీనివాస్, తాళ్లూరి పాపారావు, వేర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, మూడు గణేష్, భూక్యా శ్రీను, మేకల వెంకటేష్, ఎర్రం రాజు, సురేష్, రఫీ, అనిల్, నాగేంద్రబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి



**గార్ల, నవభూమి, జూన్ 27:** మాదిగలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా ఎదగాలని ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కోళ్ళ శివ మాదిగ కోరారు. గార్లలో శుక్రవారం అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమ్మలు జరగకపోవటం వల్ల మాదిగలు విద్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టపోయారని, దండోరా ఉద్యమంతో పాలకులు ఎస్సీ వర్గీకరణ చేసిందని, దీనిని మాదిగలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పోలేపాక ఎల్లయ్య, మండల కమిటీ అధ్యక్షుడు దూడపుంగు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మురళి, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, హనుమంతరావు, మురళీకృష్ణ, పాపారావు, మహిళా సంఘం నాయకులకు గంగా, శారద, రాజమ్మ, పాల్గొన్నారు

# రైతులు వెదజల్లే పద్దతిని అలవరుకోవాలి



**గార్ల, నవభూమి, జూన్ 27:** రైతులు నేరుగా విత్తనాలు వెదజల్లడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చునని, ప్రతి రైతు వెదజల్లే పద్దతిని అలవర్చుకోవాలని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. గార్ల మండలం దుబ్బ గూడెం గ్రామంలో శుక్రవారం వెదజల్లే పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతిని అనుసరిస్తే ఎకరాకు సుమారు ఎనిమిది వేల రూపాయలు ఆదా అవుతుందని, రైతులకు ఎంతో శ్రేయస్కరమన్నారు. విత్తనాలు వెదజల్లడం నాటి నుండి వ్యవసాయ శాఖాధికారుల సూచనలు పాటిస్తే పంట దిగుబడులు గణనీయంగా పెరుగడంతో పాటు సమయానికి ముందే కోతలు చేసుకోవచ్చున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మేఘన, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం, ఆర్థికంగా ఆదరించిన ఉపాధ్యాయులు

**గుండాల జూన్ 27 నవభూమి:** గుండాల మండల కేంద్రం లో కస్తూరి భా పాఠశాల లో రాత్రి వాచ్ మేన్ గా పని చేసి వూకే లక్ష్మి తీవ్రమైన అనారోగ్యం తో చనిపోయింది. శుక్రవారం ఆమె దశ దిన కర్మలు సందర్భంగా కస్తూరి భా పాఠశాల లో పని చేసే టీచర్స్ వర్కర్స్ అందరూ కలిసి 15300 రూపాయలు నగదు, క్వింటా బియ్యం, ఐదు కేజీలు కంది పప్పు ఇచ్చారు. టి యస్ యస్ యు యస్ ద్వారా 25000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిభా ప్రిన్సిపాల్, టీచర్స్, వర్కర్స్, విద్యార్థులు పాల్గొన్నారు



# రాష్ట్ర టీఎన్జీవో కార్యవర్గంలోకి ఖమ్మం జిల్లా టిఎన్జీఓ నాయకులు










**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 27 –** ఈ రోజు హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీఓ భవన్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన టీఎన్జీవోస్ సీనియర్ నాయకులు జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ మరియు లను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని కార్యదర్శి పదవుల్లో నియమించారు. గతంలో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గం లో కీలక బాధ్యతలు నిర్వహించినారు. ఈ పదవుల్లో మూడేళ్లపాటు కొనసాగుతారు. రాష్ట్ర కార్యవర్గం లో కీలక పదవులు ఇచ్చి ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చినందు కు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్, ముజీబ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఎన్నిక కాబడిన ఇరువురు పూర్తి స్థాయి లో ఉద్యోగుల కు అందుబాటు లో ఉంటారని తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన మరియు ఉద్యోగుల పిఆర్సి కి సంబంధించి అనేక విషయాలు ఈ కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవో నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, యర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పలువురి శుభాకాంక్షలు**

టి ఎన్ జి ఓస్ యూనియన్ కేంద్ర సంఘంలో కార్యదర్శి పదవి పొందిన జయపాల్ విజయకుమార్ ను పలువురు ప్రముఖులు అభినందించింది శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ ఎం పి పి కొప్పుల అశోక్, బందెల నాగార్జున, భాస్కర్ యాదవ్, సొసైటీ మాజీ అధ్యక్షులు పూసులూరి పుల్లయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు,పప్పుల సుధాకర్ ఎలువారిగూడెం మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, మందడి ఇజ్రాయిల్, ఉండేటి ప్రకాష్, పూజ వెంకటరత్నం, దోమల రమేష్, కొప్పుల దిలీప్, కొప్పుల రాజేష్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

# ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

■ గోదావరి వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీఓ దామోదర్ రావు



**భద్రాచలం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** గత సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే ఏజెన్సీ మండలాలలోని గ్రామాలకు చేపట్టవలసిన మౌలిక సదుపాయాల గురించి డివిజనల్ లెవెల్ సమావేశంలో ఆయన పాల్గొని శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పునరావాస కేంద్రాలలో మంచినీరు సరిపడా ఆహారము మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. వరదలు ఎక్కువైనప్పుడు రోడ్లమీద గ్రామాలకి వెళ్లే మార్గాలలో కెనాల్సు పొంగిపొర్లుతాయని, ప్రజలు వెళ్లకుండా పంచాయతీ సెక్రటరీలు పోలీస్ శాఖ వారు కాపలా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, మత్స్య శాఖ వారు బోట్లు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ సిబ్బంది 24 గంటలు గిరిజనులకు సేవ చేయాలని అన్నారు. గోదావరి వరదలు వస్తున్నప్పుడు రైతులు కరెంటు మోటార్లు ద్వారా పొలాలకు నీళ్లు సరఫరా చేయడానికి అమరుస్తారని వారికి కరెంటు మోటార్లు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ వచ్చే సమావేశానికి గోదావరి వరదలలో విధులు నిర్వహించే అధికారులు పూర్తిస్థాయి ప్రణాళికలు తయారు చేసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్ డి సి రవీంద్రనాథ్ మరియు జిల్లా, డివిజనల్ అధికారులు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీరాములవారికి వెండి కవచాల సమర్పణ



**భద్రాచలం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** నెల్లూరు వాస్తవ్యులు ఓ సంతోష్ కుమార్ రెడ్డి సాహిత్య దంపతులు పర్ణశాల రాములవారికి సుమారు 9 కేజీల వెండితో రూ.12 లక్షల విలువగల వెండి కవచాలను శుక్రవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వైదిక బృందం పాల్గొన్నారు

## నూతన కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**అశ్వారావుపేట టౌన్ జూన్ 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట మున్సిపాలిటీ కి నూతన కమిషనర్ గా నియమితులైన నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసిన అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లోని పలు సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ రావు, అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, జజ్జూరపు శ్రీరామమూర్తి, పేరాయిగూడెం మాజీ ఉప సర్పంచ్ జగన్నాథం, తాళం సూరి, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో వైద్య శిబిరం



**ఎర్రుపాలెం, నవభూమి, జూన్ 27:** మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు శుక్రవారం బనిగండ్ల పాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో భాగంగా జ్వరం,జలుబు,దగ్గు,తలనొప్పివంటి వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థు లను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వారికివక్తిగత పరిశుభ్రత ,హ్యాండ్ వాష్ టెక్నిక్స్,వర్షాకాలంలో వచ్చే వ్యాధులు డెంగ్యూ, టైఫాయిడ్,అతిసార వంటి వ్యాధులపట్లఅవగాహన కల్పించా రు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత, హెల్త్ అసిస్టెంట్స్ శాయిరెడ్డి, అశోక్, వెంక టేశ్వరరెడ్డి,ఏఎన్ఎం పార్వతీ,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆశాకార్యకర్త లు రమణ,సీత,తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో చిత్తవుతున్న యువత..

- అంధకారంలో యువత భవిష్యత్తు
- నిర్మూలించాలంటున్న జనం
- జూన్ 26 డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ కథనం







**కల్లూరు, నవభూమి, జూన్ 26:** నేటి సమాజంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును అంధకారంలోకి మార్చుకుంటున్నారని ప్రజలు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మానవ శరీరానికి హాని కలిగించే కొన్ని పదార్థాలను డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి. సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటినిసంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. పాదపద్రవ్యాలు సేవించిన వారు భిన్నంగా ఆలోచించాలా చేస్తాయి. డెలీరియం అనే దశకు దారి తీసిన తర్వాత రాత్రికి, పగటికి తేడాతెలియదు. ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలని భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. డిస్అస్సోసియేటివ్ అనస్థెటిక్స్ లాంటివి తీసుకోవడం వల్ల నొప్పి తెలియకుండా చేస్తాయి. నార్కోటిక్ అనాల్జెసిక్స్ వాడటం వల్ల నొప్పి తగ్గి ఉద్రేకాన్ని కలిగిస్తాయి. ఇవి తీసుకునే వారి భావోద్వేగాలు మారిపోతూ ఉంటాయి. ఓపియం (నల్ల మందు), కొకైన్, హెరాయిన్, డెమెరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్ ఈ తరహా మాదక ద్రవ్యాల కిందకు వస్తాయి. మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల ఆకలి తగ్గిపోతుంది. నిద్ర పట్టదు. అల్సర్లు, క్రామ్ప్సు వస్తాయి. జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. నిద్రలో సమస్యలు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, అందరితో పోట్లాటలు చేస్తారు.చేతులు, కాళ్ళు వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.జుట్టు ఎండిపోతుంది, వయసు మీరిపోయినట్లుకనిపిస్తారు.మాటలో తడబాటు కలుగుతుంది. కళ్ల కింద నల్లని వలయాలుఏర్పడతాయి. కొంత మంది డ్రగ్స్ కొనుక్కోవడం కోసం దొంగతనాలు చేయడం కూడా మొదలుపెడతారని వైద్యులు చెబుతున్నారు. డ్రగ్ వినియోగం వల్ల జరిగే నష్టాలను వివరించేందుకు ప్రతి ఏటా జూన్ 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుతున్నారు. ప్రస్తుతం గంజాయి వినియోగం కూడా ఎక్కువ అయింది. సిటీల్లో రేవ్ పార్టీల సంస్కృతి పెరుగుతుంది. పిల్లలు తల్లి తండ్రుల వద్ద ఉండకుండా చిన్న తనం నుండి వారికి దూరం ఉండి చదువుకోవడం, ఒత్తిడిని తట్టుకునేందుకు డ్రగ్స్ వినియోగం పెరిగినట్లు వివిధ నివేదికలు చెబుతున్నాయి. డ్రగ్స్ ను నియంత్రణ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈగిల్ టీం ను ఏర్పాటు చేసింది. విద్యార్థులని డ్రగ్స్ కు దూరంగా ఉంచాలంటే వారికి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేయాలి. వారిని పుస్తక పఠనం వైపు మళ్ళించాలి. విద్యాలయాల్లో డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను వివరించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. యువతకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించాలి. మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలి.అటు ప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఉమ్మడి కార్యాచరణ ద్వారానే వీటిని నియంత్రణ చేయవచ్చని అంటున్నారు. ప్రభుత్వాలు డ్రగ్స్ లను అణచివేసి యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరుకుంటున్నారు.

**డీఎస్ వర్మారావు-నవభూమి రిపోర్టర్ కల్లూరు..**

# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

**(1 వ పేజీ తరువాయి)** ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పని సరి అని అన్నారు. ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు, పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డులు పొందాలంటే ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని సూచించారు.పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు.అంగన్ వాడీ కేంద్రాలు,హాస్పిటల్, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేసేలా చూడాలని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు. అప్ డేట్ ప్రక్రియ సంబంధించిన ఆధార్ సేవా కేంద్రాలకు తగిన సూచనలు చేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1947, %ఎజుూాఏబఱఅఝఱ.అవ్.ఱఅ% ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ నమోదు కేంద్రాలు, ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ- డిస్ట్రిక్ మేనే జర్ సైదేశ్వరరావు ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజి యన్ యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మొహ్మద్ సౌభన్, కొత్తగూడెం ఆర్టిఓ మధు, డిప్యూటీ జెడ్ పి సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎల్డిఎం రామ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,నీలయ్య సెర్ప్ అడిషనల్ డి ఆర్ డిఓ రఘు కుమార్ జిల్లా మీసేవ మేనేజర్ సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు దోమతెరలు పంపిణీ చేసిన జక్కుల రాంబాబు





**అశ్వారావుపేట టౌన్ జూన్ 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం గ్రామపంచాయతీ రేగళ్ల గ్రామంలో ఆదివాసి గిరిజనులకు తమ సొంత ఖర్చులతో 50 కుటుంబాలకు దోమతెరలు పంపిణీ చేయడం జరిగింది. సామాజిక సేవకుడు జక్కుల రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసి గిరిజన బిడ్డలకు దోమతెరలు పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు. వర్షాకాలం ఈ ప్రాంతాలలో అధిక జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటారు అని ఈ ప్రాంతాలలో అధికంగా దోమల ప్రభావం ఉంటుంది అని ఈ సీజన్లో దోమకాటుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది అని వాటిని అరికట్టే దాంట్లో భాగంగా నా వంతు సహాయంగా గిరిజన బిడ్డలకు దోమతెరలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా గిరిజన ప్రజలు మాట్లాడుతూ మాకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా నేనున్నా అని ముందుకు వచ్చే రాంబాబు అన్నకు మా గిరిజన కుటుంబాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## ముచ్చటగా మూడోసారి

### - సిపిఐ మండల కార్యదర్శిగా సుధాకర్



**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 27:** ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి కలిపి గూడూరు పాడుకు చెందిన పుచ్చకాయల సుధాకర్ ముచ్చటగా మూడోసారి సిపిఐ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా ఉన్న రంగారావు( మద్దులపల్లి), చెరుకుపల్లి భాస్కర్( ఏదులాపురం), కలింగి మోహన్ రావు( కామంచికల్), బానోతు రామ్మూర్తి (కస్నా తండా) ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన సిపిఐ 14వ మండల మహాసభలో ఈ మేరకు నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తొలుత ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి బాడీని ఎన్నుకున్నారు. కాగా వారి ప్రతిపాదన మేరకు మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు నియామకమయ్యారు. నూతనంగా ఏర్పాటైన బాడీ మూడు సంవత్సరాలు కొనసాగనుంది

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**కొత్తగూడెం / చర్ల జూన్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేశవాపురం పంచాయతీ పరిధిలోగల రాళ్ల గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన చింత ఫిల్లింగ్ స్టేషన్, లక్ష్మీ కాలనీ లో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చర్ల రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు







## కొత్తగూడెం ఇల్లెందు క్లబ్‌లో డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు

### ■ గుర్తింపు సంఘం (ఏఐటియూసి) యూనియన్‌తో 51వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం






**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లెందు క్లబ్ ఈ శుక్రవారం గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్, అన్ని ఏరియాల నాయకులతో 51వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైందని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన అంశాల గురించి చర్చించారు.

అనంతరం డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు అధ్యక్షతన సుహృధ్భావ వాతావరణంలో ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించడం జరిగింది. యాక్టింగ్ క్లర్క్‌లను క్రమబద్ధీకరణ చేయాలి. సెక్యూరిటీ గార్డుల ఖాళీలను అంతర్గత అభ్యర్థులచే భర్తీ చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఎన్ ఓ సీ లను వెంటనే క్లియర్ చేయాలి,

ఉద్యోగులు తక్కువ గ్రేడ్ నుండి ఉన్నత స్థాయి గ్రేడ్ కు మారినప్పుడు వారికి ప్రమోషన్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, రాష్ట్ర లేబర్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రిల్ ఆపరేటర్ల కేడర్ స్కీమ్ కేసును (కేసు నం. 109/2014) పరిష్కరించాలని, బొగ్గు ఉత్పత్తి ని సింగరేణి ఉద్యోగులు మాత్రమే నిర్వహించాలని, కారుణ్య నియమకాలు: గని ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల వారసులకు సర్క్యులర్ నెం.సీఆర్ పీ/పీ ఈ ఆర్/ఐ ఆ ర్/ఎస్/554/2579, తేదీ. 11.12.2009 ప్రకారం వారికి గల విధ్యార్హతల ప్రకారం తగిన ఉద్యోగం కల్పించాలి మరియు డిగ్రీ అర్హతలో ఎటువంటి వ్యత్యాసం లేకుండా చేర్చాలి. కుమారులు, కుమార్తెలతో సమానంగా, అల్లుడికి కూడా కారుణ్య నియమాకాన్ని సంవత్సరం లోపు ధరఖాస్తు చేసుకొని పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలన్నారు. పైన చర్చించిన అంశాలపై త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసుకుంటామని డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు తెలిపారు. విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడటంలో భూగర్భ గనులలో ఉద్యోగుల మాస్టర్ల శాతం పెరిగేలా రక్షణ సూత్రాలు పాటిస్తూ, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయటంలో సంస్థకు సహాయ సహకారాలను అంధించాలని డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, గుర్తింపు కార్మిక సంఘం వారిని కోరారు. ఈ సమావేశంలో యజమాన్యం తరపున డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఐఏఎస్, జిఎం ( పర్సనల్) ఐఆర్%డ%పిఎం కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం (ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, హెచ్ఓడి(ఎంఎస్) బి.రవి, హెచ్ఓడి(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం(హెచ్ఆర్డి) రఘు కుమార్, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఎంఎస్) వెంకయ్య, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, మరియు ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, ఎండి.అక్బర్ అలీ, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.






## నేటి నుంచి వారాహి నవరాత్రులు ప్రారంభం



**రుద్రంపూర్ జూన్ 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారాహి... లలితాదేవికి సైన్యాధ్యక్షురాలు, సప్త మాతృకలలో వారాహి ఒకటి. ఈమెను లక్ష్మీదేవి స్వరూపంగా కూడా కొలుస్తారు. ఈమె వరాహ స్వామి అర్ధాంగి. వారాహి దేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు కూడా పూజిస్తారు. బౌద్ధ మతం వారు కొలిచే వజ్రవారాహి, మరీచి ఈమె ప్రతిరూపాలే అంటారు. మార్కండేయ పురాణంలోని దేవీ మాహాత్మ్యంలో శుంభ నిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుండి వారి స్త్రీ రూప శక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుండి శివాని, విష్ణువు నుండి వైష్ణవి, బ్రహ్మ నుండి బ్రహ్మాణి, ఇలా వరాహ స్వామి నుండి వారాహి ఉద్భవిస్తుంది. వారాహి వరాహ రూపంలో చేతిలో చక్రం, ఖడ్గంతో వర్ణితమైంది. వామన పురాణం, మత్స్యపురాణంలో కూడా వారాహీ దేవత ప్రస్తావనలు ఉంటాయి. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్తనవరాత్రులు అంటారు. వారాహి దేవి లలితా పరాభట్టారిక సేనాని.. లలితసైన్యంలోని రథ, గజ, తురగ, సైన్య బలాలు అన్నీ వారాహి ఆధీనంలో ఉంటాయి. అందుకే ఆవిడను దండనాథ అన్నారు. ఈమెకు ప్రత్యేక రథం ఉంది. దానిపేరు కిరి చక్రం. ఆ రథాన్ని



1000 వరాహాలు లాగుతాయి, రథసారథి పేరు స్థంభినీ దేవి. ఈమె రథంలో దేవతా గణమంతా కొలువై ఉంటుంది. ముఖ్యంగా ఆయుర్వేద మూలపురుషుడైన ధన్వంతరి, దేవవైద్యులైన అశ్విని దేవతలు వారాహి రథంలో ఉంటారు. వారాహీ అమ్మవారు అంటే భూదేవి. హిరణ్యాక్షుడు భూదేవిని జలాల్లోకి తీసుకువెళ్ళినప్పుడు, శ్రీమహావిష్ణువు వరాహరూపంలో అవతరించి, వాడిని సంహరించి, భూదేవిని రక్షిస్తాడు. శ్రీలక్ష్మీ సహస్రనామ స్తోత్రంలో వారాహీ ధరణీ ధ్రువా అని కనిపిస్తుంది. ఆమె అనేక స్వరూపాలతో భక్తుల పూజలందుకుంటోంది.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించిన వాసవీ క్లబ్ సభ్యులు



**అశ్వారావుపేట రూరల్ జూన్ 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బానోత్ నాగరాజు ప్రమోషన్ మీద అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ పదవీ బాధ్యతలు చేపట్టినందుకు వాసవి క్లబ్ తరఫున వారికి వాసవి క్లబ్ జోన్ చైర్ పర్సన్ సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాలగంగాధర్, వాసవి క్లబ్ సెక్రటరీ సమయంతుల మోహన్, గంగాధర్, దోపుగుంట్ల శ్రీనివాసరావు అందరూ కలిపి చిరు సత్కారం చేయడం జరిగినది.

## 'వనం'ను పరామర్శించిన టియుడబ్ల్యూజే నాయకులు



**ఖమ్మం, నవభూమి జూన్ 27:** టి యు డబ్ల్యు జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు,మన తెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లుని ఖమ్మం నగరంలో ఆయన నివాస గృహంలో శుక్రవారం టి యు డబ్ల్యు జే ఐ జే యు రాష్ట్ర , జిల్లా నాయకులు పరామర్శించారు. ఈనెల 22న వనం వెంకటేశ్వర్లు మాతృమూర్తి కి.శే వనం లక్ష్మమ్మ నల్గొండలో మరణించిన విషయం తెలిసిందే. ఈవిషయం తెలిసి శుక్రవారం బురాన్ పురం లోని ఆయన నివాస గృహంలో లక్ష్మమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి ,సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జ్ నల్లజాల వెంకటరావు, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దీన్, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మహేందర్, జనార్ధనా చారి, పసుపులేటి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలస్యం పాపారావు తదితరులు పాల్గొన్నారు

## మురళి కృష్ణ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 27 :** మచ్చ బొల్లారం డివిజన్ మురళీకృష్ణ ఎన్క్లేవ్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పార్క్ అభివృద్ధి పనుల లో భాగంగా బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పార్కులో బోర్వెల్ పైప్ లైన్ గ్రీనరీ పాత్ వేస్ బెంచెస్ మొదలగు సమకూర్చారని తెలియపరిచారు కాలనీ సమస్యలపై కూడా సామరస్యంగా విని మౌలిక వసతులు కల్పించుట తన కర్తవ్యం గా భావిస్తానని ఆయన చెప్పడం జరిగింది డ్రైనేజీ సమస్యలు అంతర్గత రోడ్లపై కూడా అవగాహన గావించారు కాలనీవాసులు మహేందర్ రెడ్డి భూపతిరెడ్డి సంతోష్ సతీష్ రెడ్డి దిలీప్ చంద్రశేఖర్ రావు నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కొండల్ రెడ్డి దేవేందర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మంట కలిసిపోతున్న మానవత్వం!

- పెట్రేగిపోతున్న అక్రమ సంబంధాలు
- కనుమరుగైపోతున్న బంధుత్వం! మానవత్వం!!





ఇటీవల కాలంలో కొన్ని నేరాలు, సంఘటనలు దేశ వ్యాప్తంగా ఆలోచనలకు, ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఎప్పుడు కనీవినీ ఎరగని రీతిలో సంఘటనలు వింటున్నప్పుడు, చూస్తున్నప్పుడు ఈ సమాజం ఎటు వెళుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉందో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనిషి ఒంటరిగా బ్రతకలేడని బంధాలను భగవంతుడు సృష్టించాడు. అదేం విచిత్రమో కానీ బంధం గొప్పదా? ఆకర్షణ గొప్పదా లేదా డబ్బు గొప్పదా అంటే బంధం కంటే ఆకర్షణకు, డబ్బులకే ప్రాధాన్యతనిస్తూ నేటి తరంలో అనేక కుటుంబాలు బంధాలను తెంపుకుంటున్నారు. మొదటిగా రోజురోజుకు పెట్రేగి పోతున్న అక్రమ సంబంధాలు. దేశంలో మాత్రం కొన్నిచోట్ల అక్రమ సంబంధాలు తప్పు కాదని కోర్టులే తీర్పులు ఇస్తుంటే ఇక వీరిని ఆపేది ఎవరు? ఒకప్పుడు కుటుంబ వ్యవస్థ, నేటి తరంలో కుటుంబ వ్యవస్థ ఏ రీతిగా ఉందో సమాజంలో జరిగే పరిస్థితులు చూస్తుంటే ఈ బంధానికి విలువ లేకుండా పోతుంది. ఈ మధ్యకాలంలో అక్రమ సంబంధాలు వలన ఎంతో మంది భార్యలు వారి భర్తలను, మరికొంత మంది భర్తలు వారి భార్యలను చంపేస్తున్నారు. ఈ అక్రమ సంబంధాల వలన భార్యలు తమ ప్రియుడు మోజులో భర్తలను అతి దారుణంగా చిత్రహింసలు పెట్టి హత్యలు చేస్తున్నారు. వీటికి తోడు భార్యలు లేదా భర్తలు వేధింపులకు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరిలో తాజాగా చేస్తున్న సర్వే ప్రకారం భార్యలే తమ భర్తలను ఎక్కువ సంఖ్యలో చంపేస్తున్నారని వెల్లడించారు. ఇలాంటి నేరాలలో చాలామంది నెటిజన్స్ భయపడుతున్నారు. పెళ్లిళ్ల చేసుకోపోవటమే ఉత్తమం అంటున్నారు. వారి సుఖం ఆనందం సంతోషం కోసం ఇతరుల జీవితాలను నాశనం చేస్తున్నారు కొందరు పురుషులు, స్త్రీలు. వీటికి బలమైన కారణం సోషల్ మీడియా, ఇంటర్నెట్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్. వీటివలన చాలామంది వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. భార్య ప్రియుని మోజులో కట్టుకున్న భర్తను, భర్త ప్రియురాలు మోజులో భార్య ను వారికి అడ్డుగా ఉంటున్నారని చంపేస్తున్నారు. వీరి వలన అభం శుభం తెలియని చిన్నారులు అనాధలవుతున్నారు. తల్లి ప్రేమను తండ్రి ప్రేమను కోల్పోతున్నారు. నేటి తరములో అక్రమ సంబంధాలకు అలవాటు పడ్డవారు ఎంతటి దారుణానికైనా తెగిస్తూ సాహసం చేస్తున్నారు. వారి ఆగడాలకు అడ్డొస్తున్నారని నవ మాసాలు మోసి పిల్లల కోసం వారి జీవితాలను త్యాగం చేసిన తల్లిదండ్రులను కూడా చూడకుండా ప్రియుని మోజులో ప్రియురాలు మోజులో తల్లిదండ్రులని హత్య చేస్తున్నారు. చాలా దారుణమైన విషయం ఏంటంటే కడుపున పుట్టిన పసి పిల్లలను కూడా వారి అక్రమ సంబంధాలకు అడ్డుగా వస్తున్నారని చిన్నారుల సైతం చంపి వేస్తున్నారు కొందరు తల్లిదండ్రులు. అక్రమ సంబంధాల వలన బంధాలను, బాంధవ్యాలను దూరం చేస్తూ చంపడానికైనా సిద్ధపడుతున్నారు. ఈ సంఘటనలు, నేరాలను ఆపాలి అంటే అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించకుండా ఉండాలి. ప్రతి ఒక్కరూ కుటుంబాల పట్ల ప్రేమ కలిగి బాధ్యత కలిగి ఉండాలి. అయితే కాస్త లోతుగా ఆలోచిస్తే చాలామంది సమాజం ఏమి మారలేదని కొంతమంది గుర్తు చేస్తున్నారు. కోట్ల కుటుంబాలు ఉన్న దేశంలో వివాహ వ్యవస్థ చాలా బలంగా ఉంది. ఎక్కడో ఓ చోట జరిగే నేరాలు మొత్తం వ్యవస్థకే ముప్పు వస్తుందని, అందుకు అలా అనుకోవడం మంచిది కాదని అంటున్నారు. అప్పటికి ఇప్పటికి తేడా సోషల్ మీడియా మాత్రమే. ఇప్పటికైనా కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని, అక్రమ నేరాలపై దృష్టి పెట్టకుండా కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చివరిగా ఒకటి చెప్పాలని తలచుచున్నాను. అక్రమ సంబంధాలకు రెండు కారణాలు ఒకటి డబ్బును చూసి, రెండు అందాన్ని చూసి. ఇవి రెండూ చివరి వరకు ఉండవు. సంపద ఒక్క దెబ్బతో పోతుంది. అందం ఒక్క వ్యాధితో పోతుంది. ఈ సంపద అందాన్ని చూసి బంధాన్ని బాంధవ్యాల్ని వదులుకుంటున్నారు. అనేకులు తెలుసుకొని నలిగిపోతున్నారు. మధ్యలో వచ్చిన ప్రేమ ఎప్పుడూ చివరి వరకు ఉండదు. నీకు ఏమున్నా లేకపోయినా నిన్ను ప్రేమించే నీ తల్లిదండ్రుల ప్రేమ చివరి వరకు ఉంటుంది. మనల్ని నమ్ముకుని వచ్చిన భార్యలను మనమే సర్వస్వం అనుకొని మనకోసం జీవిస్తున్న వారిని మోసం చేయకుండా, భార్యలను ఎంతో నమ్మి, ప్రేమిస్తున్న భర్తను గౌరవిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎట్టి రీతిగా కష్టపడుతున్నారో పిల్లల గ్రహించినప్పుడు, పిల్లలకు తల్లి ప్రేమ, తండ్రి ప్రేమ కావాలని ఆలోచించినప్పుడు ఈ అక్రమ సంబంధాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది.

**శెనగ మల్లేష్, సీనియర్ జర్నలిస్ట్**
**బుర్గంపాడు, సెల్: 9603068110**

## అన్నదాత పాత్రను పోషించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించిన కామేపల్లి ఏవో తారా దేవి



**కామేపల్లి,నవభూమి, జూన్ 27 :** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామం లో రైతులకు పొలాలలో నేరుగా వరి వెదజ ల్లు సాగు విధానం పై మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి క్షేత్రస్థాయిలో శుక్రవారం అవగాహన కల్పించారు.ద మ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానం పై పలు సూచనలు చేశారు.తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజ న్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని,సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12 కిలోల విత్తనా లు చల్లుకోవాలని,విత్తిన 48 గంటల లోపు పెండి మిథాలిన్ 1.2 లీటర్ల కలుపు మందును 200 లీ.నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు.సాధార ణంగా వానకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయి కానీ వారం రోజులు కన్నా ఎక్కువ ఉంటే నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుందని,కలుపు 2 నుంచి 4 ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫోమెన్ ఇథాక్సి సల్ఫోరాన్ 90 గ్రాములు లేదా పెనాక్సులం o సైహాలోఫాస్ బ్యూటైల్ 800 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవా లని సూచించారు.పిలక దశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువ కట్టాలని అన్నారు.ఈ విధానం వల్ల ప్రయోజనాలు అనేకం ఉన్నాయని తెలిపారు.

వానాకాలం వర్షాలను సద్విని యోగం చేసుకుని సకాలంలో వరి ని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, నారుమడి పెంచే ఖర్చు లేదు, నాటు వేయవలసిన అవసరం లేదు,సగానికి సగం ఖర్చులు కూడా తగ్గించవచ్చు అన్నారు. తద్వారా ఎకరాలకు 7 వేల రూపాయల వరకు ఆదాఅవు తుందని,నేరుగా విత్తు కున్న ప్పుడు వరి వారం నుంచి 10 రోజులు ముందుగా కోతకు వస్తుందని అన్నారు.ఈ పద్ధతి కాలువల చెరువుల కింద సాగుకు అత్యంత అనుకూలం గా ఉంటాయని ఏవో తారా దేవి వివరించారు.ఈ కార్యక్ర మంలో రైతులు కొరివి మోహ న్ రావు, నల్లమోతు రవి,దిరి శాల జనార్దన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు

# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచామృతాభిషేకం






**పాల్వంచ టౌన్ జూన్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళా తాళాలతో దేవస్థానం అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవస్థానంలోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం, పంచా హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు. అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కుమారుని భవిష్యత్తుపై బెంగతో తండ్రి బలవన్మరణం

**జూలురుపాడు, జూన్ 27 (నవభూమి ప్రతినిధి)–** కట్టుకున్న భార్య మరణంతో మానసికంగా కుంగుబాటుకు గురై ఏకైక కుమారుని భవిష్యత్తు పై బెంగతో కన్ను మూసిన వ్యక్తి హృదయ విదారక విషాద సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన బానోతు భద్రం(28) అనే వ్యక్తికి పది సంవత్సరాల క్రితం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ప్రియాంకతో వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల వీక్షిత్ ఏకైక సంతానం. ఆరు నెలల క్రితం ప్రియాంక అనారోగ్య కారణాలతో మరణించింది.

ఆ తర్వాత మృతుడు భద్రం, ఒంటరితనాన్ని భరించలేక,తన కుమారుని బాగోగులు చూసుకునేందుకు బేతాళ పాడు గ్రామానికి చెందిన పద్మ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. తన కుమారుడు వీక్షిత్ ను తన మొదటి,రెండవ భార్య తరపు కుటుంబ సభ్యులు మంచిగా చూసుకోవడం లేదని, తన కుమారుడి భవిష్యత్తు పై బెంగతో తీవ్ర మనోవేదనకు గురై, మనస్థాపం చెంది రాచబండ్ల కోయగూడెం గ్రామ శివారున గల వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మరణించాడు.తన కుమారుని మరణం పై తనకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి బానోతు బద్యా ఫిర్యాదు మేరకు జూలురుపాడు ఏ.ఎస్.ఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# భద్రాచలం ఐటిడిఏకు జాతీయస్థాయిలో గుర్తింపు

## ■ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీవో రాహుల్

**భద్రాచలం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** అధికారులు సిబ్బంది అందరం కలిసి మెలసి ఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నది సాధించి ఐ టి డి ఏ కు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం కాలం పూర్తి అయినందున ఐటీడీఎ యూనిట్ అధికారులు, సిబ్బంది ఏర్పాటుచేసిన వార్షికోత్సవ కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పనిచేసిన సమయంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి నా సొంతంగా కొన్ని నిర్ణయాలు తీసుకొని కార్యక్రమాలకు రూపొందించి అమలు చేయడం వలన సత్ ఫలితాలు పొందామని,, అదే తరహాలో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజన సంక్షేమానికి నా వంతు సేవలు అందించాలని దృక్పథంతో ముఖ్యంగా గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి సారించానని, అందుకు గిరిజన విద్యను పునాది నుండి విద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలు వచ్చాయని అలాగే పదవ తరగతి అయిన తర్వాత గిరిజన విద్యార్థులు వారు అనుకున్నది సాధించడానికి వివిధ శాఖల అధికారులతో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని దాంట్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. అధికారుల అందరి పర్యవేక్షణ వలన ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు 100% సాధించడం జరిగిందని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం రూపకల్పన చేయడానికి అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సహకరించడం వలన మ్యూజియం సర్వ సుందరంగా తయారు చేయడం వలన రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఇంత గుర్తింపు రావడానికి మనమందరం ప్రణాళిక ప్రకారము పనిచేయడం వలన సాధ్యమైందని అన్నారు. అలాగే కోయ భాష నేటితరం బాలబాలికులకు తెలియజేసే విధంగా కోయ భాషలోనే వివిధ కరపత్రాలు ప్రచురించడం జరిగిందని,ప్రస్తుతం మన ఐటీడీఏకు పూర్వ వైభవం వస్తున్నదని, ప్రస్తుతం గిరిజనుల సంక్షేమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం, గిరిజన మహిళల కొరకు ఇసుక ర్యాంపుల నిర్వహణ వంటి పథకాలు ఐటిడిఏ ద్వారానే అమలవుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ అనేది తప్పనిసరిగా పాఠశాలలో అమలు చేస్తున్నామని, ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి పాఠశాలల్లో సాంస్కృతి సాంప్రదాయాల పరంగా అదనంగా ఒక పీరియడ్ నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల గ్రూప్ శిక్షణ అందించడానికి ప్రయత్నిస్తున్నామని అలాగే వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు సిబ్బంది అందరం కలిసికట్టుగా మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మన వంతు సహాయ సహకారాలు అందించి ఐటీడీఏకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పిఓను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏటీడీవో అశోక్ కుమార్, ఏసీఎంవో రమేష్, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, డిఎం జి సి సమ్మయ్య, ఏడిఎంహెచ్వో చైతన్య, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









# మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి: ఎస్సై రమేష్ బాబు

**ఎర్రుపాలెం, నవభూమి, జూన్ 28:** అంతర్జా తీయ మాదకద్రవ్యం, అక్రమరవాణా వ్యతి రేక దినోత్సవాన్నిపురస్కారించుకొనిఎస్సై ఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమాదకద్రవ్యాల నిర్మూలనఅవగాహన ర్యాలీ పోలీస్ స్టేషన్ వద్ద నుండి రింగు సెంటర్ వరకు నిర్వహించారు.ఈ సంద ర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన ర్యాలీని ఎస్సై రమేష్ బాబు జండా ఊపి ప్రారంభించారు.మత్తు పదార్థాలకు బాని సలై తమ బంగారు భవిష్యత్తును అంధ కారం చేసుకోకూడదని విద్యార్థులు ప్ల కార్డులు ప్రదర్శించారు.అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. యువత పురోగతికి,భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్య త్తును నిర్ణయించేదియువతఅని, అలాంటి యువత డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా,ఎన్నో చట్ట వ్యతి రేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసు కుంటున్నారని,దానికోసమే ముందుగానే



మత్తుపదార్థాలనునిర్మూలించియువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడు కోవాలనిసూచించారు.మండలంగంజాయి,డ్రగ్స్ నిర్ములనకుజిల్లాలోని కళాశాల లో,పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు,యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908,పోలీ స్ వారికి అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు



**రుద్రంపూర్ జూన్ 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామం నందు రాసాల తిరుపతయ్య – మహేశ్వరి దంపతుల కుమార్తెలు భవ్యశ్రీ, ఉహల ఓణీల అలంకరణ వేడుకకు హాజరయి చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు. వీరితో పాటుగా కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, గాజుల సీతారామయ్య, బంధుమిత్రులు పాల్గొన్నారు

# నేడు ఇల్లెందులో సిద్ధార్థ నేచర్ క్యూర్ సెంటర్ ప్రారంభం



**ఇల్లెందు జూన్ 27 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలో నేడు సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించనున్నారు. స్థానిక మార్కెట్ యాడ్ రూట్ లో ఏర్పాటు చేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ప్రముఖ దంత వైద్యులు రవికుమార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేసిన రిటైర్డ్ అధికారి, మాస్టర్ కే సీతారాములు, రచయిత డాక్టరేట్ అవార్డు గ్రహీత కొమిరె వెంకన్న లు పాల్గొననున్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు తెస్తూ మానవ జీవితాన్ని ప్రకృతికి దగ్గర చేస్తూ నేచురోపతి ఆక్యుపంక్చర్ వైద్య విధానం ద్వారా స్వల్ప దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయనున్నట్లు సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను ఆక్యుపంక్చర్ తెరపిస్టు ఎల్ వెంకన్న తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని పొందే అవకాశం ఈ సెంటర్ ద్వారా ఉందని తెలిపారు. మనం అనేకరకాల ఆహార అలవాట్లతో రోజు రోజుకు రోగాల బారిన పడుతున్నామన్నారు. విచిత్రమైన జబ్బులు మనిషి మనుగడకు ప్రశ్నార్థంగా మారుతున్నాయని, ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని, అలాంటి మార్పు కోసమే సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రాలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నిధులు కేటాయించండి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరచేందుకు ప్రభుత్వం "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ " ప్రాజెక్టును చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ మేరకు ఇప్పటివరకు రూ.200 కోట్లు ఖర్చుతో 55 పాఠశాలల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ పాఠశాలలు అంతర్జాతీయ ప్రమాణాల విద్యను అందించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కేంద్ర మంత్రి రాందాస్ కి రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఐటిఐ శిక్షణలో ఉన్న గిరిజన యువతకు

## వెల్డింగ్ మెషిన్స్, టూల్ కిట్స్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ స్కీం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐటిఐ లో పలు వృత్తులలో నైపుణ్యం సాధించిన యువకులకు ఒక్కోటి రూ 55 వేలు విలువైన వెల్డింగ్ మెషిన్స్, టూల్ కిట్స్ ను 10 యూనిట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం అందజేశారు. వెల్డింగ్ వర్క్ షాప్ లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీమ్ ద్వారా గత నెలలో కాట్స్,చైర్స్ మరియు టేబుల్స్ (ఫర్నిచర్) ను వెల్డింగ్ వృత్తిలో నైపుణ్యం పొందిన గిరిజన యువతతో తయారు చేయించినట్లు అధికారులు ఎస్పీ కీ వివరించారు.

ఆ ఫర్నిచర్ ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు,వెల్డింగ్ మిషన్స్ టూల్ కిట్స్ ను వెల్డింగ్ ట్రైనీస్ కు శుక్రవారం అందించారు. అనంతరం మెకానికల్, ఎలక్ట్రికల్, ఫిట్టర్ ఇతర విభాగాలను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఏర్పాటు



చేసుకొని క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో విజయం సాధిస్తారన్నారు. చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా, మంచి స్నేహితులను ఏర్పరుచుకుని తాము నిర్దేశించుకున్న గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు. వృత్తి నైపుణ్యంతో జీవితంలో విజయం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.జిల్లాలోని ఆదివాసీ, గిరిజన యువత అభివృద్ధి వరకూ పోలీస్ శాఖ కూడా అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా, కొత్తగూడెం డీస్పీ రెహమాన్, ఐ.టి.ఐ కాలేజీ ప్రిన్సిపాల్, ఏపీఎం వెంకయ్య, ఐ.టీ.ఐ కాలేజీ స్టాఫ్ వెల్డింగ్ ట్రైనీస్ పాల్గొనటం జరిగింది.

# జాబ్ మేళాలో 800 మందికి నియామక పత్రాలు

- యువత ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉండాలి
- ఖమ్మం క్యాథలిక్ బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్







**జూలురుపాడు, జూన్ 27 (నవభూమి ప్రతినిధి)–** ప్రపంచంలో భారత దేశం అత్యధికంగా యువతరాన్ని కలిగి ఉన్నది. యువశక్తి తో దేశాన్ని అభివృద్ధిని పథంలో ముందుకు నడిపేందుకు అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేదని రోమన్ క్యాథలిక్ మిషన్ ఖమ్మం డయాసిస్ బిషప్ డాక్టర్ సగిలి ప్రకాశ్ ఆవేదన వ్యక్తంచేశారు.ఆర్ సి ఎం ఖమ్మం పీఠం, డాన్ బాస్కో, దిశా సంస్థలతో కలిసి సంయుక్తంగా క్రీస్తు జ్యోతి కళాశాల వేదిక గా శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వాలు అందరికీ ఉపాధి కల్పించటం సాధ్యం కాదని,యువత స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కనిపెంచిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని జీవితంలో విజయం సాధించాలని సూచించారు.యువత కు ఉపాధి కల్పించేందుకు బాధ్యత తీసుకున్న డాన్ బాస్కో, దిశా సంస్థలను స్వచ్ఛందంగా పాల్గొని వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన కంపెనీలను అభినందించారు.జాబ్ మేళా విజయవంతమైన ప్రకటించారు.జాబ్ మేళాలో హైదరాబాద్ నుంచి 27 కంపెనీలు పాల్గొన్నాయి.

దాదాపు 1700 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. 1200 మందిని ఎంపిక చేసి 800 మందికి నియామక పత్రాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.హాజరైన అందరికీ భోజన వసతి కల్పించారు.కార్యక్రమ నిర్వాహకులు ఫాదర్ జస్టిన్,క్రీస్తు జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కొరివి థామస్ ను బిషప్ తో పాటు పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ డైరెక్టర్ ఫాదర్ దామాల సురేష్,బిషప్ కార్యదర్శి ఫాదర్ తుడుం విజయ్, పెద్ద గోపతి విచారణ కర్తలు ఫాదర్ కిన్నెర రమేష్, తల్లాడ విచారణ కర్తలు ఫాదర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్ల కోసం త్వరలో తెలంగాణ ప్రభుత్వం యాక్ట్ తెబోతోంది

- వివేక్ వెంకటస్వామి మంత్రి ప్రెస్ మీట్ పాయింట్స్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** గిగ్ వర్కర్ల హక్కుల కోసం కొత్త చట్టం తేవాలని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.ఇప్పటికే రాజస్థాన్, కర్ణాటక లో గిగ్ వర్కర్ల కోసం యాక్ట్ లు ఉన్నాయి. గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని ఆలోచన జరుగుతుంది. గిగ్ వర్కర్ల హక్కుల అమలు కోసం 66 సలహాలు సూచనలు వచ్చాయి. గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రభుత్వం ఫస్ట్ స్టెప్ వేయబోతోంది. గిగ్ వర్కర్ల తో తరచూ



చర్చలు జరిపి సలహాలు, సూచనలు తీసుకుంటున్నాం. గిగ్ వర్కర్ల యాక్ట్ ను త్వరలోనే కేబినెట్ పంపబోతున్నాం. తెలంగాణలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారు. కొత్త యాక్ట్ గిగ్ వర్కర్ల కు ఎంతో ఉపయోగపడుతుంది. బిల్లులో 1 లేదా 2 శాతం సెస్ పెట్టడానికి బోర్డు ద్వారా అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నాం.

# అరుదైన ఆపరేషన్లకి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

## విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు



**కొత్తగూడెం జూన్ 27 నవభూమి ప్రతినిధి:** సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామం నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రి కి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు.సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు

# విద్యా ప్రమాణాలు మెరుగైన వసతులే ప్రామాణికం

## ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం యోచన

## నిర్దేశిత సమయంలోనే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు.. ఇతర వసతులు... ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్నంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు.ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలనుప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

# వర్గ పోరాటాల ద్వారానే సమాజాభివృద్ధి

# మతోన్మాదాన్ని ఎదుర్కొనేది మార్క్సిజమే

## ■ పొన్నం,పాపినేని




**ఎర్రుపాలెం, నవభూమి, జూన్ 28 :** అధికారం కోసంజరిగే కొట్లాటలలోమార్పు జరిగేది పార్టీలుమనుషులుతప్ప బూర్జవా పార్టీల విధానాలు మారవని సమాజంలో విశిష్ట సిద్ధాంతం కలిగిన రాజకీయ పార్టీ సిపిఎం పార్టీ ఒకటేనని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు,పాపినేనిరామనరసయ్య పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండల స్థాయి రాజకీయ శిక్షణతరగతులుకామ్రేడ్రామిశెట్టి పుల్లయ్య భవనమునందుశుక్రవారంప్రారంభించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్నాయకులు కోటి సుబ్బారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు .రెండురోజులు నిర్వహించే శిక్షణ తరగతు లలో భాగంగా మొదటిరోజు జరిగిన శిక్షణ తరగతులలో పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.శిక్షణ తరగతులు ప్రారంభ%శీ%గా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడతూత్వరలో జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మండలంలో నిర్వహించబడిన రాజకీయ శిక్షణా తరగతులు దోహదపడతాయని, విజయం సాధించడం కోసం కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ కార్యక్రమం విశిష్టత అనే అంశంపై ఉదయం పొన్నం వెంకటేశ్వరరావు,పార్టీ కేంద్ర మహాసభల తీర్మానంపై పాపినేని రామ నరసయ్య సాయంత్రం క్లాసులో బోధించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్పొరేట్ సంస్థల ప్రయోజ నాల కోసం మత రాజకీయాలు చేస్తున్న బిజెపి దేశానికి అత్యంత ప్రమాద కరమైనదని, ఆర్ఎస్ఎస్అడుగు జాడలలోనడుస్తుందని విమర్శించారు. గత తార్కిక భౌతిక వాద సూత్రాలను ముందుకు తీసుకుని వెళ్లే భాగంలో మార్క్సిస్ట్ ఏర్పడిందని భౌతికవాద సిద్ధాంతాలను ప్రజలందరికీ అర్థమయ్యేవిధంగా తెలియపరచలని అన్నారు.ఏడాదిన్నర కాలంగా రాష్ట్రంలో స్థానిక సంస్థలఎన్నికలునిర్వహించక పోవ డంతో గ్రామాలఅభివృద్ధి కుంటుపడిందని, సమస్యలతోగ్రామాలు కునారిల్లుతున్నా యని అన్నారు.వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.దేశం లో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ఇందిరా గాంధీప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింద ని,కేంద్రంలో కొనసాగుతున్న మోడీ ప్రభు త్వం నేడు అప్రకటితఎమర్జెన్సీని అమలు చేస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నిక లలోగెలిపేలక్ష్యంగా గ్రామాలలోకార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గామాసుజోగయ్య, సగుర్తిసంజీవరావు ,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు ,నల్లమోతు హనుమంతరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు, మేడగాని తిరుపతిరావు,దూదిగం బసవ య్య,గోధుమ వెంకటేశ్వరరావు,మందపు ప్రభాకర్,కన్నెబోయిన శ్రీను,షేక్ ఫకీర్, దివ్వెల వీరాంజనేయులు,గొల్లపూడి లక్ష్మి నాగులవంచ వెంకటరామయ్య,పెసర మల్లి ఇమెలమ్మ,షేక్ లాల,కూడెల్లి నాగేశ్వ రరావు,గవరరాజు రాములు,లగడపాటి అప్పారావు,చిత్తారు కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయాలి

## ■ పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం క్రైం, నవభూమి, జూన్ 27:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు.

ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిని ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిపి కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ



ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తిం చడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హొటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, గోదాములు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్-10లో

భాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ - 11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హోమ్ తరలించినట్లు తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%ఉ%ఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ (డిఈఓ), విజయ భస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ) టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్‌మెంట్)అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్‌స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు